ANDHRA JYOTI Vijayawada Regd. No HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones : 74212, 74343

ఎడిటర్ : నండూరి రామమోహనరావు

సంపుటి 18 సంచిక 160 | విజయవాడ, డిసెంబర్ 15 1977 గురువారం | 6 పేజీలు 30 పైసలు

15-12-77.
STATE CENTRAL LIBRARY
123525

"ఆంధ్రజ్యోతి" చందారేట్లు

	దినపత్రిక ఏజెంటుద్వారా రు.పై.	దినపత్రిక పోస్టుద్వారా రు.పై.	వచిత్ర వార పత్రిక ఏజెంటుద్వారా రు.పై.	వచిత్ర వార పత్రిక పోస్టుద్వారా రు.పై.
1 నెలకు	9-40	10-00	3 నెలకు 9-75	10-40
3 నెలలకు	28-20	30-00	6 నెలకు 19-50	20-80
6 నెలలకు	56-40	60-00	12 నెలకు 39-00	41-60
12 నెలలకు	112-80	120-00		

ఫోను 62065 72116
Estd 1972
మాకల్పతరు గ్రూపులలో సభ్యులుగా చేరండి
పదిరూపాయలనుండి లక్షరూపాయలవరకుగల బహుమతులు పొందండి.
ఆంధ్రా బ్యాంకు వారి గ్యారంటీ కలదు.
MEC
మహేంద్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్
H.O. బస్సుకొట్టవద్ద, శ్రీకనకదుర్గాభవనం, విజయవాడ-520001

ప్రధాని శ్రీ మొరార్జీదేశాయి మొన్న భార్యతోడూ వెళ్ళినప్పుడు నేపాల్ ప్రధాని శ్రీ బిస్తాతో కలిసి విమానంలో వెళ్ళి ఎవరెస్ట్ పర్వతశిఖరాన్ని తిలకించినప్పటి చిత్రం

నేడో రేపో కాంగ్రెసు కార్యవర్గ సభ్యత్వానికి ఇందిర రాజీనామా

తాలిదశలో ఆంధ్ర, కర్నాటకలలో కొత్త పార్టీ స్థాపన

బెంగుళూరు, డిసెంబర్ 14— కాంగ్రెస్ పార్టీలో చీలిక అనివార్యం. ఒకటి, రెండు రోజులలో కొత్త పార్టీ స్థాపన తొలుత కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలో జరుగుతుందని కర్ణాటక రవాణాశాఖ మంత్రి శ్రీ అజీజ్ సేట్ నేడిక్కడ ప్రకటించారు.

ముఖ్యమంత్రి శ్రీ అర్స్ మద్దతుదారులలో ముఖ్యుడైన శ్రీ సేట్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ బ్రహ్మానందరెడ్డి కాంగ్రెస్ అధ్యక్షుడుగా కొనసాగినంతకాలం సమైక్యత నిర్వర్తించి నిరర్థకమని అన్నారు. ఆయన ఢిల్లీ నుంచి నేడిక్కడికి తిరిగి వచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ అర్స్ తిరుపతి తాను నేడిక్కడ ప్రకటన చేస్తున్నట్టుగా చెబుతూ, మాజీ ప్రధాని శ్రీమతి గాంధీ ఒకటి రెండు రోజులలో కాంగ్రెస్ కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా చేస్తారని ప్రకటించారు.

కాంగ్రెస్ పార్టీ చీలిక గురించి ప్రస్తుతం ఢిల్లీలో వున్న శ్రీ అర్స్ రేపోఎల్లుండో ప్రకటన చేస్తారని ఆయన పేర్కొన్నారు.

శ్రీ అర్స్ తిరుపతిలో విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడికి వచ్చారు.

కొత్త పార్టీ పేరు ఏమిటని ప్రశ్నించగా, "ఇది దేశీయ కాంగ్రెస్" అని వుండగలదని భావిస్తున్నట్టు ఆయన అన్నారు.

ప్రశ్న : అంటే మీరు విడిపోయిన కాంగ్రెస్ అని చెప్పబోతున్నారా?

శ్రీ సేట్ : అవును

శ్రీమతి గాంధీ కొత్త పార్టీకి నాయకత్వం వహించాలని కార్యకర్తలు చెప్తున్నారు. శ్రీ అర్స్ కోరుతున్నారని. అదంతకూడా అలాగే కోరుతున్నారని శ్రీ సేట్ అన్నారు.

కాంగ్రెస్ పార్టీలో రాబోతున్న ఈ చీలిక జనతాపార్టీలో కూడా చీలికను దారితీయగలదని, జనతాపార్టీలో చేరిన కాంగ్రెస్ వాదులను శ్రీ జె. హెచ్. పాటిల్ వర్గం రోడ్డు

[మిగతా 8 వ పేజీలో]

తుపానుకు గురైనప్రాంతాలలో రైతులకు పశువుల పంపిణీకి బృహత్పథకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 14 — కోస్తా జిల్లాలలో ఇటీవల తుపానువల్ల పశువులను కోల్పోయిన రైతులకు పునరావాసం కల్పించే విషయం రాష్ట్ర ప్రభుత్వం ఒక బృహత్పథకాన్ని చేపట్టినట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ వెల్లడించారు. తుపాను బాధితులకు గురైన కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో అధిక సంఖ్యలో పశువులు మృతిచెందాయి. తుపానులో 25 వేల పశువులు 25 400 గొర్రెలు, 85 వేల కోళ్ళు, 7,530 ఎండుగులు చనిపోయినట్లు స్థూలమైన అంచనాలను బట్టి తెలుస్తున్నది.

తుపాను దెబ్బతిన్న ప్రజలకు పశువులను పంపిణీ చేయడం కూడా ఈ కార్యక్రమంలో భాగంగా పుట్టుంది. ఇలాంటి పరిస్థితుల విషయంలో ప్రభుత్వం ఈ విధంగా వుంటుంది (1) పెద్ద రైతులు, సన్నకారు రైతులందరికీ తుపాను బాధితుల సహాయవిధి నుంచి ఇరవై శాతం సబ్సిడీ వుంటుంది (2) సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ సూచి సన్నకారు రైతులకు 50 శాతం సబ్సిడీ మధ్యతరహా రైతులకు వ్యవసాయ కార్మికులకు 33⅓ శాతం సబ్సిడీ వుంటుంది.

రెండు దశలలో ఈ కార్యక్రమాన్ని అమలుపరుస్తారు. దీనితో వెంటనే అమలు జరిగే తక్షణ కార్యక్రమాన్ని వర్షం అరు నాలాలలో అమలు జరుపుతారు రెండవది "దీర్ఘకాలిక కార్యక్రమం".

తక్షణ కార్యక్రమం

తుపాను దెబ్బతిన్న 55 వందల కుటుంబాలకు ఈ కార్యక్రమాల క్రింద 15 0 జతల ఎద్దులను, 1500 పాడి పశువులను, గొర్రెల పెంపక కేంద్రాలు వంద. 200 పౌల్ట్రీ విభాగాలు (ఒక్కొక్క విభాగంలో నాలుగు మాసాల వయస్సు కల వంద కోళ్ళుంటాయి), 2 0 వందల పెంపకం కేంద్రాలుంటాయి ఒక్కొక్క కేంద్రానికి నాలుగు పందులను సరఫరా చేస్తారు.

సన్నకారు, మధ్యతరహా రైతులు ఈ కార్యక్రమం క్రింద కి వస్తారు ఈ కార్యక్రమం క్రింద ప్రభుత్వానికి 1 60 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది

దీర్ఘకాలిక కార్యక్రమం

తుపానులో మృతిచెందిన పశువులస్థానే అయిదువేల జతల ఎద్దులు. ఇరవై వేల పాడి పశువులు 1200 గొర్రెల పెంపకం కేంద్రాలు, 800 పౌల్ట్రీ విభాగాలు. రెండు వేల వందల పెంపకం కేంద్రాల సరఫరా ఈ కార్యక్రమంక్రింద వస్తాయి.

దీర్ఘకాలిక కార్యక్రమానికి కావలసిన పశువులను వి. జాబ్. హరియానా, గుజరాత్ రాష్ట్రాల నుంచి తెప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది.

తుపానువల్ల పంటలు పూర్తిగా ధ్వంసమయినందున పశుగ్రాసం ఒక సమస్యగా పరిణమించింది, అందువల్ల మూడు వేల ఎకరాలలో పశువులకు ఆహారంగా ఉపయోగించే గడిని పెంచడానికి రైతులకు విత్తనాలు సరఫరా చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఎకరానికి 25 కిలోగ్రాముల చొప్పున యూరియా సరఫరా చేస్తారు

పశువులను పంపిణీచేసినా, వాటికి గ్రాసం సమకూర్చే స్థితిలో రైతులు లేరు కనుక పశువులతోబాటుగా వాటికి రెండు రైతులకు సరిపడే గ్రాసాన్ని కూడా సరఫరా చేయడం జరుగుతుంది.

తుది కార్యక్రమానికి దాదాపు ఎనిమిది కోట్లరూపాయల వ్యయమవుతుంది. సన్నకారు రైతుల అభివృద్ధిసంస్థతో పాటు తమ విడులనుంచి ఈ మొత్తంలో రాష్ట్ర ప్రభుత్వం మూడుకోట్ల రూపాయలను తరిమిగిలిన మొత్తాన్ని ఆర్థికసంస్థల ద్వారా బుణాల రూపంలో సేకరించడం జరుగుతుంది సన్నకారు, మధ్యతరహా రైతులు, వ్యవసాయ కార్మికులలో ఏ వర్గానికి చెందినవారోనన్న అంశంపై ఆధారపడి ఈ కార్యక్రమం క్రింద ప్రయోజనం పొందేవారికి 45 నుంచి 50 శాతం సబ్సిడీ లభిస్తుంది.

"అత్యాయికస్థితి కాలంలో సంజయ్ ఆదేశంపై 150 వేల కట్టడాలను ఢిల్లీలో ధ్వంసం చేశారట!"

"అతో తుపానుదెబ్బ"!

కయిరోలో ఇజ్రాయెల్, ఈజిప్టు అధికారుల సమావేశం

కయిరో, డిసెంబరు 14—30 సంవత్సరాల శత్రుత్వం తర్వాత పశ్చిమాసియాలో శాంతి పాదనకు ప్రతిపాదనలను రూపొందించడానికి ఇజ్రాయెల్, ఈజిప్టు అధికారులు నిన్నరాత్రి ఇక్కడ సమావేశమైనారు.

వారు ఇజ్రాయెల్, ఈజిప్టు నాయకులు జరుపనున్న సమావేశానికి అజెండా రూపొందిస్తారు

ఇజ్రాయెల్ అధికారుల ప్రతినిధివర్గం నాయకుడు బెన్ ఎలిషార్, ఈజిప్టుకు చెందిన డాక్టర్ ఎస్మాత్ అబ్దుల్‌మాగుడ్‌లు చర్చలు జరిపారు

కోర్టు ఉత్తర్వులు కూడా ఖాతరు చేయకుండా ఢిల్లీలో ఇళ్ల నిర్మాణం

—షా కమిషన్ ఎదుట పోలీసు అధికారి సాక్ష్యం

న్యూఢిల్లీ, డిసెంబరు 14— కోర్టు ఉత్తర్వులను ఖాతరుచేయకుండా ఢిల్లీలో కట్టడాలను ఢిల్లీ అభివృద్ధి సంస్థ, పౌర అధికారులు పడగొడుతున్నప్పటికి జోక్యం చేసుకోనవలసిందిగా పోలీసులకు ఆదేశాలివ్వ లేదని ఒక సీనియర్ పోలీసు ఉద్యోగి నేడు షా కమిషన్ ఎదుట చెప్పారు

కోర్టులు జారీచేసిన స్టే ఆర్డర్ లను ఇళ్ళను పడగొట్టేవారికి చూపెట్టినప్పుడు వారు తమ పట్ల మొరటుగా వ్యవహరించినట్టు విన్న కొందరు సాక్షులు చెప్పిన అంశాన్ని జస్టిస్ షా నేడు పోలీసు అధికారి దృష్టికి తీసుకువచ్చారు

కోర్టు ఉత్తర్వులను చూపెట్టినప్పుడు వాటివిషయంలో పందర్భాలలో ఫోన్ కాలులు పోలీసుల దృష్టికి వచ్చినవా? అని ఢిల్లీ సెంట్రల్ డిస్ట్రిక్టు పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆర్. కె. ఓహ్రిని జస్టిస్ షా ప్రశ్నించారు.

కొందరుమంది ఇళ్ళయజమానులు కోర్టు ఉత్తర్వులను ఢిల్లీ అభివృద్ధి సంస్థ, అధికారులకు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు చూపెట్టినట్టు పోలీసు ఉద్యోగులు తనకు చెప్పారని ఆయన అన్నాడు.

కోర్టు ఉత్తర్వులను ఖాతరుచేయకుండా ఇళ్ళ నిర్మాణాలను కార్యక్రమాలను నిర్వహిస్తున్న అధికారులపై చర్య గైకొనడం పోలీసులకు సాధ్యపడలేదని శ్రీ ఓహ్రి తెలిపారు.

పోలీసు ఉత్తర్వులను కూడా ఖాతరు చేయకుండా ఇళ్ళను నిర్మాణంచినట్టు పోలీసులకు ఎట్ల ఫిర్యాదులు రాలేదని ఒక ప్రశ్నకు శ్రీ ఓహ్రి సమాధానం చెప్పారు.

కోర్టు ఉత్తర్వులను చూపెట్టిన వారిని భారత శిక్షాస్మృతి సెక్షన్ల క్రింద లేదా డి. ఐ ఆర్. క్రింద అరెస్టు చేసి ఆ తర్వాత "మిసా" క్రింద వారిపై చర్య గైకొన్నమాట వాస్తవమేనా? అని ప్రశ్నించగా కోర్టు ఉత్తర్వు పొందిన ప్రతి ఒక్కరిని పోలీసులు అరెస్టు చేశారనడం నిజంకాదని శ్రీ ఓహ్రి బదులు చెప్పారు

డి ఐ జి. లేదా పి ఐ డి లు అందచేసిన సమాచారం ప్రాతిపదికపై అరెస్టుచేశామని. వారిలో కొంత మందికి కోర్టు ఉత్తర్వులు కలవని ఆయన పేర్కొన్నారు.

జనసంపంపట్ల సామరస్యాన్ని ప్రకటించిన వలసవారిని ఆ రోజులలో అరెస్టుచేసినట్టు ఆయన ఒక ప్రశ్నకు బదులుచెప్పారు.

ఆస్ట్రేలియాచే 5 వికెట్లు నష్టానికి 63 పరుగులు

పెర్త్, డిసెంబరు 14— బుధవారం మెల్బోర్న్‌లో వర్షం ఆస్ట్రేలియా ఇండియా జట్ల మధ్య జరుగుతున్న ఒకరోజు క్రికెట్ మ్యాచ్‌లో నేడు లంచ్ సమయానికి వర్షం ఆస్ట్రేలియా కంట్రి జట్టు ఐదు వికెట్ నష్టానికి 63 పరుగులు చేసింది మొత్తం 60 ఓవర్లు ఆడవలసి వుంది

సెంట్రల్ జోన్ రంజీపోటీ

జైపూర్, డిసెంబరు 14— ఇక్కడి విదర్భ, రాజస్థాన్‌ల మధ్య మూడురోజులు జరిగే సెంట్రల్ జోన్ రంజీలీగ మ్యాచ్‌లో నేడు లంచ్ సమయానికి వర్షం సమయానికి విదర్భ ఆరు వికెట్ల నష్టానికి 67 పరుగులు చేసింది మిడియం (పేసర్ వినోద్ సుదుర్ 26 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు.

జమ్మూ-కాశ్మీర్ ఢిల్లీ జట్లమధ్య జరుగుతున్న నాన్‌స్టాప్ రంజీపోటీలో నేడు రెండవ రోజు లంచ్ విరామ సమయానికి జమ్మూ-కాశ్మీర్ మూడు వికెట్లు 63 పరుగులు చేసింది. అంతకు ముందు ఢిల్లీ మూడువికెట్లకి 480 పరుగులతో డిక్లేర్ చేసింది.

మిర్యాలగూడెంవద్ద 25 కోట్ల ఖర్చుతో సిమెంటు ఫ్యాక్టరీ

హైదరాబాద్, డిసెంబరు 14— నల్గొండ జిల్లా మిర్యాలగూడెం తాలూకాలోని వజీరాబాద్‌లో 25 కోట్ల రూపాయలతో ప్రైవేటు రంగంలో సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటుకానున్నదని ఎక్సైజు శాఖ మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి నేడిక్కడ తెలియజేశారు.

ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ మూడేళ్ళలో ఉత్పత్తి ప్రారంభమవుతుందని అన్నారు. ఈ ఫ్యాక్టరీ రోజుకు వెయ్యి టన్నుల సిమెంటు ఉత్పత్తి చేస్తుందని, దీనికోసం ప్రైవేటు సంస్థకు 223 ఎకరాల స్థలం కేటాయించామని చెప్పారు.

ఫ్యాక్టరీ నెలకొల్పుతున్న ప్రాంతంలో ముడి సరుకు సమృద్ధిగా లభిస్తుందని 12 సిమెంటు ఫ్యాక్టరీలు పనిచేస్తాయని ఆయన తెలిపారు. సమీపంలో క్విస్టానది ప్రవహిస్తున్నందున నీటికొరతలేగాని, విద్యుచ్ఛక్తిలో లేగాని వుండదని, ఇదిగాక పిడుగుపాడు-బీబీనగర్ రైల్వే లైన్ ఆ ప్రాంతం నుంచి వెళుతుందని మంత్రి వివరించారు

రాష్ట్రంలో ఇప్పటికే సిమెంట్ ఉత్పత్తిచేస్తున్న ఒక సంస్థ మిర్యాలగూడెం తాలూకాలో మరో సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటుకోసం లైసెన్సు అడిగిందని శ్రీ రెడ్డి చెప్పారు. దానికి లైసెన్సు త్వరలో మంజూరు కాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

16 వ తేదీన ముఖ్యమంత్రి ఢిల్లీ పయనం

పశ్చిమగోదావరి, డిసెంబరు 14 - కడచిన నెలలో తుపాను, వర్షాలు దెబ్బతిన్న ప్రాంతాలకి మరింత కేంద్రసహాయం కోరడానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు 16వ తేదీన ఢిల్లీ వెళ్ళనున్నారు

తుపాను దెబ్బతిన్న ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలకు ఐదు వందల కోట్ల రూపాయలు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరగా కేంద్ర ప్రభుత్వం "అత్యవసర నిధి"లోనుంచి 15 కోట్ల రూపాయలు మంజూరుచేసింది

రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ, తుపానుకు వరదలకు గురైన ముప్పై పరిపాలనలను కేంద్రం మరింత సహాయం చేయగలదని తాము ఎదురుచూస్తున్నట్టు చెప్పారు

మంత్రి రెండు రోజుల వర్షతస అనంతరం మంగళవారం ఉద్యోగుల సమావేశంలో మంత్రి శ్రీ సుబ్బారాయుడు ప్రసంగిస్తూ పన్నుల వసూలును త్వరితం చేయాలని తుపాను దెబ్బతిన్న ప్రాంతాలతో సహా ఎక్కడ పన్నులు రద్దుచేసే సమస్య లేదని ఆయన అన్నారు.

బొగ్గు వాణిజ్య సంస్థకు 78 కోట్ల మేరకు నష్టం

న్యూఢిల్లీ, డిసెంబరు 14 — బొగ్గు వాణిజ్య సంస్థకు ఈ సంవత్సరం సుమారు 78 కోట్లరూపాయల మేరకు నష్టం వస్తుందని భావిస్తున్నట్టు ఇంధనం శాఖ మంత్రి శ్రీ పి. రామచంద్రన్ నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు

గత రెండు సంవత్సరాలలో ఆ సంస్థకు 80 కోట్ల రూపాయలకుపైగా నష్టాలు వచ్చాయి

ప్రభుత్వరంగ సంస్థలో ఆ విధంగా వరసగా నష్టాలు రావడంపట్ల ఎలుగుబంగ్ కాంగ్రెసు జి తాహిర్ ల సభ్యులు తమ ఆందోళన వ్యక్తంచేసి, వసంతగ్గించడానికి తక్షణం ఏదో ఒకటి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఆ సంస్థ వ్యవహారాలు పరిశీలించడానికి ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటుచేయడం జరిగిందని మూడు నెలలలో ఆ కమిటీ నివేదిక సమర్పిస్తుందని శ్రీరామచంద్రన్ సభ్యులకు హామీ యిచ్చారు

ఈలోగా, పొదుపు చర్యలు తీసుకోడానికి ఆ సంస్థకు కొన్ని మార్గదర్శక సూత్రాలను జారీచేసినట్టు మంత్రి తెలియజేశారు.

ఉత్పత్తి ఖర్చులు పెరగడం నష్టాలకు ప్రధాన కారణమని శ్రీ లక్కప్ప అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు. ఉత్పత్తి ఖర్చు పెరిగిన దానికి అనుగుణంగా బొగ్గు ధరలు పెరగలేదన్నారు

వేతనాల బిల్లుపెరుగుదలవల్ల ఉత్పత్తి ఖర్చు పెరిగిందన్నారు నిష్పత్తుల సవరణ పేడక అందిన తరువాత. కొన్ని అనుకూల చర్యలు తీసుకోగలమని ఆశిస్తున్నట్టు మంత్రి చెప్పారు.

ఆక్రమంగా బొగ్గు త్రవ్వకాన్ని శాంతి, భద్రతల సమస్యగా ఎగిరిపోకుండా, అనవసరమైన చర్య తీసుకోవలసిందని బీహార్, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రులకు ఇంతకు ముందే వ్రాసినట్టు శ్రీ సంజీవరావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

ప్రస్తుత సంవత్సరంలో ఉత్పత్తి ఖర్చు పెరిగింది, అయినా ప్రస్తుతానికి బొగ్గు ధర సవరించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు శ్రీ రామచంద్రన్ తెలియజేశారు.

షా కమిషన్ పదవీ కాలం ఆరు నెలలు పొడిగింపు

న్యూఢిల్లీ డిసెంబరు 14—అత్యయిక పరిస్థితి కాలంలో జరిగిన అత్యాచారాలపై విచారణ జరుపుతున్న షా కమిషన్ పదవీ కాలాన్ని 1978 జూన్ 30 వ తేదీ వరకు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఆ కమిషను పదవీకాలం ఈ సంవత్సరం ఆఖరుతో పూర్తిఅయ్యేటట్టు తొలుత నిర్ణయించారు

శ్రీ హెచ్. కె. కపాడియా, మంత్రి ఇద్దరు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ ధరమ్‌చాల్ మండల్ నేడు లోక్‌సభలో ఆ విషయం చెప్పారు

కమిషన్ పై డిసెంబరు 31వ తేదీ వరకు వ్యయం 32 18 లక్షల రూపాయలు వుండుందని కూడా మంత్రి చెప్పారు.



జగ్గయ్యపేట సమీపాన మొన్న పాలేరు నదిలో పడిపోయిన ఏలూరు-హైదరాబాద్ ఆర్. టి సి. బస్సు

పెద్దఎత్తున ఆర్. టి. సి. నకిలీ టిక్కెట్లు పట్టివేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం డిసెంబర్ 14 — లక్ష రూపాయలపైన నకిలీ ఆర్ టి సి. టిక్కెట్లను పోలీసులు మొన్న ఇక్కడి స్వాధీనం చేసుకున్నారు.

అంతకుముందు ఈ నెల 8వ తేదీన కొత్తగూడెం ఆర్ టి సి. డిపో జిల్లా మేనేజర్ శ్రీ ఎం నారాయణ తన సిబ్బందితో కొత్తగూడెం తిరువతి ఎక్స్‌ప్రెస్ బస్సుపై కాపుగాయగా హఠాత్తుగా దాడి జరిపి ఆ బస్సు కండక్టరు కన్నుగప్పి ఉన్నట్టుగా టిక్కెట్లు పది రూపాయల విలువగలవి సుమారు పదివేల రూపాయల విలువగల నకిలీ టిక్కెట్లను స్వాధీనం చేసుకున్నారు. తిరిగివెళ్లి కండక్టరును మార్చాలని మేనేజర్ ఆదేశించారు. అయితే బస్సు తిరుగుప్రయాణం చేసిన తర్వాత ఆ కండక్టరు తప్పించుకొనిపోయాడు

డిపో కార్యాలయానికి సమీపంలో నివసిస్తున్న మరొక కండక్టరు కూడా ఇదే విధమైన అవినీతి చర్యకు పాల్పడుతున్న అనుమానంతో ఈనెల 11వ తేదీన పోలీసులు స్టింగ్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మసూద్ అలీ ఆధ్వర్యంలో దాడి జరిపి, కిడ్డలు కిట్టదాగా పడివున్న నకిలీ టిక్కెట్లను, నెందరు వెయడానికి ఉపయోగించే మూడు మిషనులు ఇంకా అదితర ముద్రణ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ టిక్కెట్లపై ఇంకా నెంబర్లు ముద్రించి ఉండకపోవడం విశేషం.

ఈ దుశ్చర్యలో అనేకమందికి ఇంకా భాగం ఉన్నట్టు పలువురు వినిపిస్తున్నాయి అని టి సి. పోలీసు అధికారులు ఇక్కడ విలేకరులతో చెప్పారు.

తుపానుబాధితులకు కెనరాబ్యాంకుచే 10 లక్షల విరాళం

న్యూఢిల్లీ, డిసెంబరు 14— ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ పుదుచ్చేరిలలో తుపాను దెబ్బతిన్న ప్రాంతాలలో సహాయకార్యక్రమాల నిర్వహణకు కెనరా బ్యాంకు పది లక్షల రూపాయలు విరాళమిచ్చింది.

ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు అయిదు లక్షలు, తమిళనాడుకు మరో లక్షలు, కేరళకు లక్ష, పుదుచ్చేరికి 50 వేలు ఇచ్చారు.

ఇదిగాక కెనరాబ్యాంకు సిబ్బంది స్వచ్ఛందంగా ఇచ్చిన విరాళాల మొత్తం 42 వేల రూపాయలు వుంది

ఆంధ్రప్రదేశ్‌లో తుపాను దెబ్బతిన్న ప్రాంతాలలో సహాయ కార్యక్రమాల నిర్వహణకు కెనరాబ్యాంకు ఒక అప్పీల్‌ను కూడా పంపింది.

ముఖ్యమంత్రి సహాయ నిధి

పచ్చని కషం పెట్టది. తట్టుకోడానికి పెద్ద కృషి జరగాలి. ఉదారంగా విరాళాలు పంపండి.

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

రాష్ట్రాల కోర్కెపై మాత్రమే సైన్యం తరలింపుకు వీలుగా రాజ్యాంగంలో మార్పులు: ఢిల్లీ అఖిలపక్ష సమావేశం నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 14 — రాజ్యాంగం 42వ సవరణలో అపకారం వున్నట్లుగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలలో అనుకూలమైన పద్ధతిలో సైన్యాలను వినియోగించే అధికారం కలిగి వుండడాన్ని ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షాలు అంగీకరించాయి.

పార్లమెంటులో ప్రతిపక్షం నాయకులతో ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు జరిపిన సమావేశంలో, రాజ్యాంగంలోని 257వ ఆర్టికల్‌ను రద్దుచేయాలని నిర్ణయించారు. ఈ ఆర్టికల్, కేంద్రానికి పైన తెలిపిన అసాధారణాధికారాన్ని ఇచ్చింది ప్రధాని ప్రతిపక్షాలతో ఈ విధంగా సమావేశం జరుపడం వరుసగా ఇది రెండవ పర్యాయం.

ఇపుడు తీసుకున్న నిర్ణయం ప్రకారం ఇకముందు రాష్ట్రాలలో శాంతి భద్రతలకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడినపుడు, స్థానిక అధికారులకు సహాయపడే నిమిత్తం కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదంతో మాత్రమే సైన్యాన్ని పంపుతుంది

ఏ అభ్యర్థి అనర్హత సమస్యనైనా నిర్ణయించే అధికారం ఇక ముందు ఎన్నికల సంఘానికి వుండేట్టు కూడా రాజ్యాంగంలో మార్పుచేయనున్నారు.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అభ్యర్థి అనర్హతను కేంద్రప్రభుత్వం నిర్ణయించేది. దీనికోసం రాజ్యాంగంలోని 103, 192 ఆర్టికల్స్‌ను సవరిస్తారు

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, స్పీకర్‌ల ఎన్నికకు సంబంధించిన ఎన్నికల వివాదాలను గతంలో ఇతర పౌరులకు వర్తించినట్టుగా ఎన్నికల సంఘం కాక, ప్రత్యేకంగా నియమించనున్న అధికారి పరిష్కరిస్తారు. దీని కోసం ఆర్టికల్ 329(ఎ) కూడ సవరించడానికి సమావేశం అంగీకరించింది.

అంటే ఎన్నికల వివాదాల పరిష్కారానికి సంబంధించి, ఈ ఉన్నత స్థానాలలో వుండేవారికి, ఎన్నికలలో పాల్గొనే పౌరులకుగల హక్కులకు మించి ప్రత్యేకమైన హక్కులు వుండవు అనేవిషయంలో ఎన్నికల సంఘం అధికారాన్ని పునరుద్ధరించారు.

చట్ట బద్ధమైన లేక మరి ఏ ఇతర న్యాయమైన హక్కులకు విరుద్ధంగా ఎట్టి దర్యాప్తైనా కోర్టులు రిట్‌లు జారీచేయడానికి వీలుగా 42వ సవరణలో హైకోర్టులకు రిట్‌లు జారీచే సేఅధికారాన్ని విస్తరించవలసిన అవసరం ఉందని సమావేశం అభిప్రాయపడింది. ఆర్టికల్ 226 ప్రకారం హైకోర్టులకు గల రిట్ జారీ చేసే అధికారాలను పునరుద్ధరిస్తుంది. అయితే, ఈ మార్పు ప్రకారం ముందుగా హైకోర్టుకు వెళ్ళడానికి వీలున్న "మరి ఏ ఇతర ప్రయోజనాలకు" ఈ అధికారం వాడుకొనడానికి వీలుండదు.

తీర్పును చెప్పే సమయంలోనే, కేసు సుప్రీంకోర్టుకు పెట్టుకొనడానికి అర్హత గురించి హైకోర్టులో సర్టిఫికేట్ జారీచేయడానికి వీలుగా 132, 133, 134 (1) (డి) ఆర్టికల్స్‌ను రద్దుచేయాలని కూడా నేటి సమావేశం నిర్ణయించింది.

ప్రస్తుతం ఆ విధంగా అనుమతి పొందడానికి దరఖాస్తును తీర్పు తర్వాత పెట్టుకొనవలసివస్తున్నది. హైకోర్టులు సహజంగానే కేసులో మంచిచెడులను బట్టి నిర్ణయిస్తాయి. ఈ విషయంలో మార్పులతో క్లయింట్ కాలాతీతాన్ని బట్టులను తగ్గించడమే.

హైకోర్టులో పెండింగ్‌లో వున్న ఉమ్మడి సమస్యగల అప్పీళ్ళను కేవలం అటార్నీ జనరల్ కోర్కెపైనైనా కాక, ఏ ఇతర వ్యక్తుల కోర్కెపైనను సుప్రీం కోర్టుకు బదిలీ చేయడానికి వీలుగా ఆర్టికల్ 139 (ఎ) ను కూడా సవరిస్తారు.

అధికారాల పెంపు విషయంలో పార్లమెంటుసభ్యులకు పార్లమెంటు, లెజిస్లేచరు సభ్యులకు ఆయా లెజిస్లేచర్లు మాత్రమే పెంచాలని కూడా సమావేశం నిర్ణయించింది

పార్లమెంటు కోరం నిబంధనలు, కార్యక్రమాల నిర్వహణ పద్ధతులకు సంబంధించిన 100, 118, 189 208 ఆర్టికల్స్‌ను రద్దుచేసి, పూర్వపు పరిస్థితిని పునరుద్ధరిస్తారు.

ఆత్యయిక పరిస్థితిలో "నాదిర్ షా క్రూరపాలన"

న్యూఢిల్లీ, డిసెంబరు 14—ఆత్యయిక పరిస్థితి కాలంలో శ్రీ సంజయ్ గాంధి ఆదేశాల ప్రకారం అమలుజరిపినట్లు చెప్పే రాజధాని మధ్యలో వున్న కరోల్ బాగ్ ప్రాంతంలో మార్కెట్‌లోని దుకాణాలను ధ్వంసం చేయడం, "నాదిర్ షా క్రూరత్వం"గా విప్పి షా కమిషన్ ఎదుట వర్ణించడం జరిగింది

భూకంపం వచ్చినప్పుడు మాదిరిగా అది వుందని కరోల్‌బాగ్ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు శ్రీ కస్తూరీలాల్ ఆనంద్ షా కమిషన్ ఎదుట సాక్ష్యం చెబుతూ, 1976 ఆగస్టులో దుకాణాలను ధ్వంసంచేసిన తరువాత దృశ్యాన్ని వర్ణిస్తూ చెప్పారు.

వ్యాపారస్తులను బహిరంగంగా శ్రీ సంజయ్ గాంధి ఏ విధంగా అవమానపరచింది, తూలనాడింది శ్రీ ఆనంద్ చెప్పారు. వ్యాపారస్తులు జనతాపార్టీకి పోనుబూతివడులు గమక, "దానం" చేయాలని శ్రీ గాంధి అన్నట్టు ఆయన చెప్పారు.

జనతాపంతో సంబంధాలు వున్నాయని చెప్పి తమను ఏ విధంగా బాధించింది తమ ఆస్తులను ధ్వంసంచేసింది తమను అవమానపరిచింది మరి ముగ్గురు వ్యాపారస్తులు కూడా తమ కష్ట గాథలను చెప్పారు పోలీసు అధికారులకు లంచాలు ఇచ్చిన విషయం కూడా వారు తెలియజేశారు.

మెట్రోపాలిటన్ కౌన్సిల్ ఎన్నికలలో రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి సావిత్రి బెహన్‌ను జరవరదలేదన్న కారణంతో, కత్తిగట్టి, ఆత్యయిక పరిస్థితి ప్రకటించిన తరువాత సేల్స్‌టాక్సు అధికారులచే తమ దుకాణాలపై దాడి చేయించినట్టు, బాదించినట్టు శ్రీ ఆనంద్ తెలియజేశారు.

శ్రీ సంజయ్‌గాంధి అజ్మల్‌ఖాన్ మార్కెట్, మస్జార్ మార్కెట్‌లను సందర్శించి, లీగడ జరిగిన ఎన్నికలలో జనసంఘం బలపరిచినవారినెందరివి నాశనం చేస్తామని దుకాణదారులను బెదరించినట్టు శ్రీ ఆనంద్ ఆరోపించారు.

దుకాణం ధ్వంసం చేయడంవల్ల తనకు 40 వేల రూపాయలు నష్టం వచ్చినట్టు ఆయన తెలియజేశారు.

సి.పి.ఐ.తో ఐక్యతకు షరతు: శ్రీ జ్యోతిబసు స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబర్ 14— దేశానికి, సామాన్య ప్రజా ఉద్యమానికి తీరని హాని చేసిన తన తప్పు విధానాలను కమ్యూనిస్టు పార్టి విడనాడనిదే ఐక్యత సాధ్యంకాదని మార్క్సిస్టు పార్టి నాయకుడు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు స్పష్టం చేశారు.

శ్రీ జ్యోతిబసు నేటి ఉదయం ఇక్కడ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ, కొన్ని మౌలిక సిద్ధాంతాలపై విభేదాల కారణంగానే రెండు పార్టీలు చీలిపోయాయని, ఎమర్జన్సీకి ముందు ఎమర్జన్సీలో కూడా కాంగ్రెసుకు మద్దతు కొనసాగించే విధానాలను సి.పి.ఐ. కొనసాగించిందని ఆయన అన్నారు.

జాతీయ స్థాయిలో మూడవ ప్రత్యామ్నాయ వామపక్షంగా కమ్యూనిస్టు పార్టి రూపొందడాన్ని గురించి ఆయన జవాబు చెబుతూ, ప్రతి పార్టికి జాతీయ పక్షంగా రూపొందాలనే వుంటుందని, అయితే మా శక్తి మాకు తెలుసునని శ్రీ జ్యోతిబసు చెప్పారు జాతీయ స్థాయిలో వామపక్ష ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయ పక్షం అవిర్భవించాలని తాము కోరుకుంటున్నామని, అయితే అది ఏ విధంగా వుండాలో అవి వ్యక్తే నిర్ణయించాలని ఆయన వివరించారు.

హింసద్వారా విప్లవం తేవాలన్న అభిప్రాయం తమ పార్టీకి లేదని ఆయన ఒక ప్రశ్నకు బదులుగా స్పష్టంచేశారు. శాంతియుత పద్ధతులలో మార్పుతేవాలన్నది తమ పార్టీ నియమావళిలో స్పష్టంగా పేర్కొనడం జరిగిందని. అయితే, ఎదురుదెబ్బ హింసాపాచర్యకు పూనుకుంటే తమ పార్టీకి మరి గత్యంతరం ఏమి వుంటుందని శ్రీ జ్యోతిబసు ప్రశ్నించారు.

సక్సెస్‌ఫుల్‌లను తమ ప్రభుత్వం పశ్చిమ బెంగాల్‌లోనే పూర్తిగా విడిచిపెట్టిందని, ఆంధ్రప్రదేశ్‌లో నేరారోపణ జరిగినవారిని మాత్రం తాము చట్టరీత్యా విడిచిపెట్టడానికి వీలులేకుండా వున్నదని ఆయన తెలియజేశారు. ఈ విషయాన్ని దృష్టికి తెస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి తెలియ వ్రాశామని, ఈ పర్యటనలో కలుసుకోవడం తటస్థపడితే ఆయన దృష్టికి సక్సెస్‌ఫుల్ విడుదల విషయం తీసుకురావాలని అనుకున్నామని శ్రీ జ్యోతిబసు వివరించారు.

జనతా పార్టీతో తమ సంబంధాల గురించి వివరిస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణకు జరపవలసిన పోరాటం ఇంకా ముగియలేదని, ఎమర్జన్సీకి కారణమైన శక్తులు తిరిగి విజృంభించడానికి ప్రయత్నిస్తూనే వున్నాయని, అందువల్ల జనతా పార్టీతో సర్దుబాట్లను తమ పార్టీ కొనసాగిస్తున్నదని శ్రీ జ్యోతిబసు చెప్పారు కాంగ్రెసును ఓడించడమే తమ పార్టీ ధ్యేయమని ఆయన చెప్పారు.

రాష్ట్రాలకుస్వతంత్ర ప్రతిపత్తి

కేంద్ర, రాష్ట్ర సంబంధాలను గురించి శ్రీ జ్యోతిబసు వివరిస్తూ, వాస్తవమైన కేంద్ర ప్రభుత్వం ఆవిర్భవించడానికి రాష్ట్రాలు కూడా శక్తివంతంగా వుండాలని. అందువల్ల వాటికి మరిన్ని అధికారాలు దత్తం చేస్తూ రాజ్యాంగాన్ని సవరించాలనికోరారు విచ్ఛిన్నకర దోరణుల తలయెత్తే అవకాశం ఇందువల్ల ఏర్పడితే వాటిని వ్యతిరేకించే వారిలో తాము ప్రథములమని ఆయన చెప్పారు.

పంక్చా ఒప్పందంవల్ల తమ ప్రభుత్వం సంతోషంగా లేనని శ్రీ జ్యోతిబసు చెప్పారు ఏడాది కొకసారి అయినా సమీక్ష జరగాలని, అందువల్ల కలకత్తా రేవుకు జరుగుతున్న హానిని తెలుసుకోవడానికి వీలుపడుతుందని తాము ప్రధానమంత్రిని కలుసుకొని చెప్పామని, అయితే అందుకు అంగీకరించలేదని ఆయన తెలిపారు. తమకు అందిన సమాచారం ప్రకారం, ఇప్పటి ఒప్పందంవల్ల కలకత్తా రేవుకు హానికలుగుతుందని తేలిందని ఆయన చెప్పారు.

చైనా-ఇండియా సంబంధాలపై వ్యాఖ్యానిస్తూ, ప్రస్తుతం సంబంధాలు సుహృద్భావ వాతావరణంలో నడుస్తున్నాయని, అదే విధి స్థితిని కొనసాగించాలని ఆయన అభిప్రాయం వ్యక్తంచేశారు.

ఎన్నికబెంగాల్‌లో తమ ప్రభుత్వం నవి చేస్తున్న తీరును ఆయన వివరించారు ప్రస్తుత చట్టాల పరిధిలో అన్నివర్గాలవారిని సంప్రతించింది. సుహృద్భావ వాతావరణంలో పేదలకు మేలుచేయడానికి ప్రయత్నిస్తున్నామని. ఈ ఏడాది 90శాతంమందికి ప్రభుత్వ ఉద్యోగులతో సహా బోనసు ఇప్పించడం జరిగిందని ఆయన చెప్పారు. అందరికి ఆహారం లభింపజేసే ఒక పథకాన్ని రూపొందించడం జరిగిందని ఆయన చెప్పారు

శ్రీ జ్యోతిబసు విన్న మొన్న కృష్ణా గుంటూరు జిల్లాలలో తమ ఎర్పాటును గురించి వివరించారు అసాధారణ పరిస్థితి ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్‌కు అసాధారణ పద్ధతిలో కేంద్రం సహాయం చేయాలని ఆయన కోరారు మొదట్లో సహాయ కార్యక్రమాలలో కొంత అలసత్వం, అసమర్థత వ్యక్తమైందని తమకు చెప్పారని, అప్పటికిలు తిలిసి పనిచేసే పరిస్థితులు కల్పించబడలేదని ఆయన అన్నారు.

అంటువ్యాధులు ప్రబలక పోవడంవల్ల వైద్యుల సేవలవల్ల వివిధ స్వచ్ఛంద సేవాసంస్థల సేవలవల్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ప్రెస్‌క్లబ్ సమావేశానికి అధ్యక్షుడు శ్రీ తుర్లపాటి కుటుంబరావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ అంబటి ఆంజనేయులు స్వాగతం పలికారు ఉపాధ్యక్షుడు శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణ వందన సమర్పణ చేశారు. మార్క్సిస్టుపార్టి పొలిటిబ్యూరో సభ్యుడు శ్రీ మాకినేని బసవపున్నయ్య కూడా సమావేశానికి హాజరయ్యారు.

చిత్రగింపండి! వాకాటి

"సిగ్గేస్తోంది మావా!" అంటూ (ఎల్లప్పుడూ ఎక్స్ సబ్బునే తాము కొనమ) నలభై రెండేళ్ళ బాలాకుమారి ఓణి వాడాల వేషంతో గెంతుతూ, పాడడం - అన్నది తెల్గూ సినిమాలో బాల ముఖ్య ఘట్టం (ఆలాటి ఘట్టాల కోసమే దేవుడు చెట్టూ చేమ సృష్టించాడు; అది వేరే విషయం...) పైపాట వంకిచి రాసిన ప్రగతి కవి ఎవరో మనకు తెలియదు కాని. ఆ వంకిచి మనం కూడా పాడుకుందామా అప్పుడే సందర్భాలు మన దైనందిన జీవితంలో ఎదురవుతూ వుంటాయి.

ఇటీవల అలాటివి కోకొల్లలుగా కనుపిస్తున్నాయి. మచ్చుకొన్ని, చిత్రగించండి!

20 30 యేళ్ళ జాతీయవేదలో గడిపినవాడు, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నవాడు, ప్రపంచాన్ని చూసినవాడు సాక్షాత్తు దేశ ప్రభుత్వంలో ఒక మంత్రిగా వెలిగినవాడు - చేతులు కట్టుకు విన్నవి—

"అలంకేనండి! అమ్మగారిమాట అని టెలిఫోన్‌లో ఎవరన్నా చెబుతే చాలండి. ఆ పనిని వెనువెంటనే చక చక చేసేవే వాళ్ళమండి.... ఆ ఇంటి దర్వాజుకూడా మాకు దైవ సమానులండి—" అని తమ నవుంపకత్వాన్ని వెల్లడిస్తుంటే— "అయ్యో.... ఇది ప్రజాస్వామ్యమా? వాళ్ళు స్వాములా? మనం ప్రజలా? వాళ్ళ వ్యక్తిత్వం ఏమయింది! తమ అధికారం పోతుందనో, కారాగారవాసం ప్రాప్తిస్తుందేమోనో భయపడిన ఈ గాలికోడి రకం జీవులు మాకు నాయకులా—అని మనిషి కొట్టుకుంటున్నప్పుడు అన్పిస్తుంది—" సిగ్గేస్తోంది మావా! అని పాడాడామని.

లెఫ్టినెంట్ గవర్నర్లు, సీనియర్ ఐఏఎస్‌లు అధికారులు, రాష్ట్ర గవర్నర్లు— అమలిత్యం వాళాటి సొదా మనకి "నడుం విగించు!", "పద్దు వదులు చెయ్యి!" అన్న ఉద్బోధలు చేసే పెద్ద మనుషులు. మేము చెలించే పన్నులతో మూనెతి మీదే పూరేగే పిరాదీ పతులు — వీళ్ళల్లో ఒక్కరి కయినా - "ఇది వెలగు కాదు చీకటి. ఇది మాయ్యుడు కాదు తైలంలేని వత్తి" అని చెప్పేటంత దమ్ములేక పోయినే, ఈనాడు సామాన్యుడు విశ్వరూపందాల్చి ఆ అసుర గణాన్ని ఒక్కొక్కరు ఉంటే, వారి మూతిపళ్ళు రాలగా వారా గాయాలను నాక్కుంటుంటే— మళ్ళీ తగుదునమ్మా అని ఉత్తరీయాలు పవరించుకొని రంగప్రవేశం చేస్తున్న ఉత్తరకుమారులను చూస్తుంటే— "సిగ్గేస్తోంది మావా"

అలవాడు విజయేందిర రాజ్యేందిర లాటి ప్రాపలబాపలో కవితలు వల్లించిన పలభీముడు. "తరతరాలకు మీ బాంచలకు, కాల్మొక్త మన్న వందిమాగధులు, "దుర్గా కాళీ చండికా" అని నైరూప్య చిత్రాలను వెలయించిన కళాకారులు. "ఇది నవయుగం" అని పగారా మోగించిన పత్రికలు- తాక్కువ అటు తిరిగి రంగు ముద్రేసుకుని, మీసాలతకించుకుని ఇటు తిరిగి — "అది మేడిపండు! మేము వెనకటికి చెప్పియుంటిమిగదా! .... ప్రజాశక్తి అంటే ప్రపంచానికి చాటిన మనవుడే గదా...." అని ప్రతికలిపే ఊపర వెల్లుల డ్రామా కిలాపాలు చూస్తుంటే "మావా! సిగ్గేస్తోంది!"

"ఈ తుపాను తాకిడికి వచ్చిన తెలుగు తల్లి గుండె చీలింది: అంచేత నా హృదయం ద్రవిస్తుంది-" అని గ్లిసరిన్ కన్నీళ్ళను కారిస్తున్న ఏడుపు మొహంతో ఒక నటుడి ప్రకటన— "నేను తుపాను బాధితులకు సానుభూతి తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సహాయం అతి స్వల్పంగా వుంది అంతేకాక ఆ సహాయాన్ని ప్రజాక్షేమ నిధులనుంచి అడ్వాన్స్‌గా సమకూర్చాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయం బాలా అనుచితంగా వుంది

ప్రజాక్షేమ నిధులనుంచి అడ్వాన్స్ ఇవ్వడంవల్ల రాలోవు సంవత్సరాలలో రాష్ట్రపై ఆర్థిక పరిస్థితి బాలా గడ్డుగా తయారవుతుంది. రాష్ట్రంలో సంభవించినది జాతీయ విపత్తు గావున ప్రజాక్షేమ నిధులతో సంబంధం లేకుండా 200 కోట్ల రూపాయలకు తక్కువ కాకుండా రాష్ట్రానికి సహాయం అందించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఎంతం రాంబాబు, గెడదావల్లి.

విద్యుత్ వసతి లేని పూరు

హుజూరాబాద్ తాలూకా గొడిశాల గ్రామంలో అయిదు వేల జనాభా కలదు. ఇందుకు విద్యుత్ వసతి లేదు. బస్సులాంటి వాహనాలు నడవడానికి కూడా సరియైన రహదారులు లేవు

గుజ్జుల రమణారెడ్డి, గొడిశాల
కరీంనగర్ జిల్లా

కవితా స్రవంతులు

తుఫాను

అప్పటిదాకా విసిరేసిన
గాలి స్తంభించి

మూర్తీభవించిన శోకంలా
సమాధి కట్టుకున్న గీతంలా
మిగిలినవి కళ్ళు
కళ్ళనిండా నిర్వేదపు కన్నీళ్ళు,

బ్రతుకుల్ని పూడ్చిన ప్రకృతి
గుండెల్నిండా పరితాపం
స్పందన పశ్చాత్తాపం.
వాసన!

జన్మల్నితోడుతూ
గ్రాసం కోసం ఆత్మ ఎగిరిపోయినట్లు
గడ్డి మూగది
హృది రోదశి

బయటకొచ్చి పరిస్థితి
ఎదురుగా కూర్చుంది
అక్కడొక
లోలోపలిది మృతదేహం!

—ఎన్. భాస్కర్

చిత్రసీమ

పి. సి. రెడ్డి దర్శకత్వంలో తిరిగి శోభన్‌బాబు

కొద్దిమంది వత్రకారుల కింద శ్రీ ఎం. ఎస్. రెడ్డి నిర్మిస్తున్న రంగుల చిత్రం "నాయుడు బావ" చిత్రీకరణ పూర్తి కావస్తోంది. ఈనెల 14వ తేదీ నుంచి వరుసగా వారాంతపు షూటింగులో జరుగుతున్న వత్రికా విస్తృతిలో [illegible] జరుగుతున్న [illegible]

"నాయుడు బావ"లో జయప్రద, శోభన్‌బాబు

మోహన్‌బాబు, సత్యనారాయణ, రాజబాబు, సాక్షి రంగారావు, సి.హెచ్. కృష్ణమూర్తి మొదలైనవారు పాల్గొన్నారు.

"మాంగల్యం తంతునానేన" చిత్రంతర్వాత పి. సి. రెడ్డి దర్శకత్వంలో శోభన్ బాబు నటించడం ఇదే ప్రథమం.

తిన రాజశ్రీ చిత్రానువాదం [illegible] పాటలు: మల్లెమాల, సంగీతం: సత్యం, కెమెరా: పి. ఎస్. ప్రకాశ్, దర్శకత్వం: పి. చంద్రశేఖరరెడ్డి. నిర్మాత: ఎం. ఎస్. రెడ్డి.

— వర్మ

ఎమర్జెన్సీ నాటిరాత్రి అరెస్టుల ముహూర్తం

న్యూఢిల్లీ, డిసెంబర్ 14— ఎమర్జెన్సీ ప్రకటించిన 1976 జూన్ 25 తేదీనాటి రాత్రి ప్రతిపక్ష నాయకుల అరెస్టులు ప్రారంభించడానికి రాత్రి 4 గంటలకు ముహూర్తంగా నిర్ణయించారు. రెండు గంటల సేపటిలో అరెస్టులన్నీ పూర్తికావాలని ఆదేశాలు జారీ అయినవి.

అరెస్టుల విషయంలో పొరపాట్లు జరగకుండా చూడటానికి నిర్వర్తితులు గుర్తుపట్టగల వారిని ప్రతి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వద్దకు పంపించారు షా కమిషన్ విచారణలో మొన్న ఈ విషయాలు వెల్లడైనవి

మీసా క్రింద ఆయా వ్యక్తుల డిటెన్షన్‌కు ఉత్తర్వులను అంతకుముందే సంతకాలు అయినవి. అంతకుముందుపోయిన తర్వాత చెప్పు చేయించడం తప్పనిసరైనదని ఢిల్లీ మెజిస్ట్రేట్ తమ సాక్ష్యంలో తెలిపారు అందుచేత 600 డిటెన్షన్ ఉత్తర్వులను సైక్లోస్టైయిల్ చేయించుకు రావలసింది అని సెషన్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ శ్రీ పి. మోహనుతిప హాజారి కోర్టుకు పంపించారు.

ఢిల్లీ సెగర పాలక సంస్థ ఉన్నతాధికారి శ్రీ రజనీ కాంత్‌ను అర్ధరాత్రి నిద్రలేపి లెఫ్టినెంట్ గవర్నర్ నివాసానికి రావలసిందిగా కోరారు. ఆయన అక్కడికి వెళ్ళేసరికి అపారమైన వెలుతురుతోగల గవర్నర్ కార్యదర్శి నవీన్ చేలా కుర్చీలో ఆసీనులై వుండగా ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శ్రీ జె కోహ్లీ నిలబడి వున్నారని సాక్షి పేర్కొన్నారు.

జన వాక్యం

అమెరికాలోని తెలుగువారి ఆవేదన

గత శతాబ్దిలో కవి వివి ఎరుగనంత పెనుతుపాను వచ్చి వేలాదిజనం మరణించినట్టు, లక్షల ఎకరాల పంటలు నాశనం అయినట్టు కోట్లకొలది నష్టం సంభవించినట్టు మాకు ఇటటి పత్రికలలో మొదటి పేజీ వార్తలవల్ల, రేడియో, టెలివిజన్లలో ప్రసారాలవల్లను తెలిసి బాలచింతించాము ఆంధ్రదేశపు అర్తనాదం విని కన్నీళ్ళు జలధరించింది ఒక్క భారతీయులే కాదు అమెరికన్లంతా 'అయ్యో మీ జన్మభూమిలో ఇంతటి విపత్తు సంభవించిందికదా అని అంటూంటే కళ్ళంబడి నీళ్ళు జలజలా రాలాయి.

భారతదేశపు కంతికూ ధాన్యాగారమైన ఆంధ్రభూమిలో ప్రాణాలుపోయి, పశువులు, పంటలు నాశనమయి ఇప్పు కూలిపోయి, ఆంధ్ర ప్రజలు కొకిస్తూంటే భౌతికంగా మేము ఇచట వున్నా మా మనస్సంతా అచటనే వున్నది

తుపాను బాధితులకు సానుభూతి తెలుపుతూ వారికి చేతనయినంత సహాయం చేయాలని ఇచట తెలుగువారంతా ఆతృతతో వున్నారు తుపానుబాధితులకోసం విరాళాలు సేకరిస్తోంది మా సంఘం. బాగా డబ్బు తిన్న రేవర్లు, దివి, చీరాల, బాపట్ల, అవనిగడ్డ ప్రాంతాలలో ప్రజలకు సహాయం చేస్తున్న రిజిష్టర్డ్ రిలీఫ్ ఆర్గనైజేషన్స్ ఎంతమంది వలంటీర్లు పనిచేస్తున్నది. ఏవిధమైన సేవ చేస్తున్నదితెలుపుతూ వెంటనే మా అడ్రసుకు వ్రాస్తే మా సంఘం యథోచితంగా ధన వస్తు సహాయం చేయడానికి సిద్ధంగా వున్నది.

అడ్రసు ఇది: కె ఎస్ నాయిలాల, ప్రెసిడెంట్, తెలుగు లిటరరీ & కల్చరల్ అసోసియేషన్, 87-26, 74 th స్ట్రీట్, జాక్‌సన్ హైట్స్, న్యూయార్క్, 11372. యు. ఎస్. ఎ

కేంద్రం వైఖరి

తుపాన్, ఉప్పెనల తాకిడికి గురైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సహాయం అతి స్వల్పంగా వుంది అంతేకాక ఆ సహాయాన్ని ప్రజాక్షేమ నిధులనుంచి అడ్వాన్స్‌గా సమకూర్చాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయం బాలా అనుచితంగా వుంది

ప్రజాక్షేమ నిధులనుంచి అడ్వాన్స్ ఇవ్వడంవల్ల రాలోవు సంవత్సరాలలో రాష్ట్రపై ఆర్థిక పరిస్థితి బాలా గడ్డుగా తయారవుతుంది. రాష్ట్రంలో సంభవించినది జాతీయ విపత్తు గావున ప్రజాక్షేమ నిధులతో సంబంధం లేకుండా 200 కోట్ల రూపాయలకు తక్కువ కాకుండా రాష్ట్రానికి సహాయం అందించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఎంతం రాంబాబు, గెడదావల్లి.

పర్చూరు బస్సుస్టాండ్‌లో శోచనీయ పరిస్థితి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేంద్రం పర్చూరు అనేక భాగాలకు కంపెనీలు, ప్రతిష్ఠిల్లులు, లారీల పర్యటనాస్థలం వున్నాయి. వ్యాపార కేంద్రం, పేలాది కూలీలసంతో క్రిక్కిరిసి వుంటుంది. గుంటూరు, చిలకలూరిపేట, చీరాల, ఇంకొల్లు వాలుగువైపుల నుంచి వచ్చిపోయే ఆరీటిసి బస్సులకు, బాపట్ల, వీరస్వామిపాలెం ఆదిపూడి. పూనూరు, పోలూరుగుండా చిలకలూరిపేట వేసవి బస్సులకు కూడలి.

కూడలి విశ్రాంతి వద్దనుంచి చీరాల రోడ్డు 100 గజాలు ఇంకొల్లు రోడ్డు 130 గజాలు, గ్రామంలోకి వెళ్ళే రోడ్డు 80 గజాలు, గుంటూరుపేట రోడు 80 గజాలు మొత్తం 340 గజాలు పాయిఖానాకన్నా విశిష్టంగా వుంది.

ఇక చీరాల రోడు దక్షిణ భాగాన ఆర్. టి. సి బస్సుస్టాండ్ ఒక మురికికూపం.

పారేసిన ఎండ్ల లొక్కలతో వందుల ప్రాకులాట, బస్సులోపం ప్రయాణికుల త్రొక్కిసలాట, బురదను చిందిస్తూ దూసుకువచ్చే బస్సులలోని నీళ్ల కోసం గిలాట ఇవి నిత్యదృశ్యాలు.

—పి. కృష్ణమూర్తి, పర్చూరు

"ఆనాడు సంజయ్‌గాంధియే ఢిల్లీ నగర పరిపాలకుడు"

న్యూఢిల్లీ, డిసెంబర్ 14— ఆ రోజులలో సంజయ్ గాంధియే "వాస్తవానికి ఢిల్లీ నగర పరిపాలకుడు" అని ఢిల్లీ మాజీ మునిసిపల్ కమిషనర్ శ్రీ ఎస్. ఆర్. తమ్‌టా సాక్ష్యమిస్తూ పేర్కొన్నారు.

సంజయ్ ని సంప్రదించకుండా ఏ ఉత్తర్వు జారీచేయడానికి వీలులేకపోయిందని ఆయన అన్నారు.

"ఏదైనా కొత్త నిర్ణయం లేదా, ఏదైనా నియామకానికి సంబంధించిన ఏ ఉత్తర్వు జారీచేయడానికైనా నేను సంజయ్‌గాంధీతో సంప్రదించాలి వుండేది" అని ఆయన అన్నారు.

1976 మార్చిలో ఢిల్లీ నగర కార్పొరేషన్ రద్దు విషయం "ఉత్తర్వులు జారీ చేయడం చదివిన తరువాతనే నాకు తెలిసింది" అని ఆయన అన్నారు.

ఆ రోజుల్లో తాను పని చేయవలసిన పద్ధతిని గురించి వివరిస్తూ, సంజయ్ గాంధీని తాను సాధారణంగా వప్పుడు జంగ్ కలిసి 1 వ నెంబర్ ఇంటిలో కలుసుకొంటుండేవారనీ, జగ్ మోహన్, జస్టిస్ అర్జున్, వేద్ అక్కడ కనిపిస్తుండేవారని ఆయన అన్నారు.

ఉర్కిమిసగేట్ ప్రాంతంలో గృహాల నిర్మాణం కార్పొరేషన్, వెగారాలు నిర్వహించిన పద్ధతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పేర్కొన్నారు.

ఢిల్లీలో గృహాల ధ్వంసం

గృహాల నిర్మాణం కాకుండా గురించిన వివరాలు ఢిల్లీ కార్పొరేషన్ వంటి సంస్థల ద్వారా నిర్మాణం జరిగేటట్లు ఢిల్లీ మాజీ మేయర్ శ్రీ జగ్ ప్రవేశ్ చంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశం జరిగినట్లు, ఆ సమావేశంలో గుడిసెల తొలగింపు విషయంలో ప్రభుత్వ విధానాలలో గుడిసెల వాసుల పునరావాసం కొరకు ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు అభిప్రాయాలు వ్యక్తం చేసారని ఆయన అన్నారు.

1976 మార్చి 31 వ తేదీన అప్పటి గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ జగ్ ప్రవేశ్ చంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు జరిగిన సమావేశంలో గుడిసెల వాసుల పునరావాసం కొరకు ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు అభిప్రాయాలు వ్యక్తం చేసారని ఆయన అన్నారు.

ఢిల్లీ నగరాభివృద్ధి సంస్థ అధ్యక్షుడిగా ఆయన జరిగిన గృహాల నిర్మాణకాండకు, పత్రికలపై వున్న పెన్సార్‌షిప్ కారణంగా తాను, మునిసిపల్ కార్పొరేషను అధ్యక్షుడి పాత్ర వహించినట్లు ఆయన తెలిపారు.

కొత్త పార్టీ స్థాపన

(1 వ పేజీ తరువాయి)

కలిగించినవి, వారు తిరిగి కాంగ్రెస్‌లోకి రాగలరని ఆయన అన్నారు.

నేడు తాను చెప్పిన విషయాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకోలేదు. తాను ఆయన తరపున మాట్లాడుతున్నానని శ్రీ పేట్ విమర్శించారు.

రాబోయే రాష్ట్రాలలో ఎన్నికలు జరగనున్నాయి. సమస్యను అసాధారణంగా కొనసాగనివ్వకూడదని ఆయన అన్నారు.

తమిళనాడులో ఈ కొత్త పార్టీ అధికారపక్షమైన అన్నా డి ఎం కె తో పొత్తు హత్యకు యత్నించగలదని ఆయన వివరించారు.

పార్లమెంటు, శాసనసభ సభ్యులలో అధిక సంఖ్యాకులు, పార్టీ సభ్యులలో అధిక సంఖ్యాకులు కొత్త పార్టీలో చేరగలరని ఆయన అన్నారు.

పార్టీ చీలిక ప్రకటన తదుపరి కొత్త పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యుల అఖిలభారత సమావేశం ఢిల్లీలో జరుగుతుందని ఆయన అన్నారు.

కాంగ్రెస్ అధిష్ఠానవర్గపు ఎంపికా పాత్ర ప్రతిపాదన టూస్థానతమైనదని ఆయన అన్నారు.

"శ్రీ చవాన్ మమ్ములను కలుసుకోవాలనుకుంటే మే మందుకు సిద్ధమేకాని మా పైకిలో మా ర్పు లేదు" అని ఆయన అన్నారు.

శ్రీ అర్స్ మంత్రివర్గం పనిని కాలం వచ్చే మార్చితో ముగిసే వరకు తర్జనభర్జనలో ఎన్నికలు జరగబోవని ఆయన అన్నారు.

వ్యాఖ్యానించడానికి శ్రీ పాటిల్ నిరాకరణ

శ్రీ పేట్ ప్రకటనపై వ్యాఖ్యానించవలసిందని కోరగా ఏ పీ సీ అధ్యక్షుడు శ్రీ కె. హెచ్. పాటిల్ నిరాకరించారు.

శ్రీ పేట్ కాంగ్రెస్ వాది కాదని ఆయన ప్రకటనపై తాను వ్యాఖ్యానించనని శ్రీ పాటిల్ అన్నారు.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు సాగించినందుకై శ్రీ పేట్‌ను పార్టీనుంచి శ్రీ పాటిల్ సస్పెండ్ చేశారు



పశ్చిమ బంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు కేంద్ర మంత్రులు ఆహారశుద్ధి పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ కృష్ణారావుకు అందజేస్తున్న దృశ్యం

దెబ్బతిన్న చేతివృత్తుల వారికి ఖాదీ బోర్డుచే ఆర్థిక సహాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబర్ 14— తుపాను వల్ల దెబ్బతిన్న వడ్రంగం, కమ్మరం, కుమ్మరం వంటి చేతి వస్తువులు చేసుకునే వారికి ఆర్థిక సహాయం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల సంస్థ నిర్ణయించుకొంటున్నది.

మొదటి దశగా 2000 మందికి తలకి 500 రూపాయలు సహాయం చేయాలని భారీ పథకాన్ని సంకల్పించినట్లు చైర్మన్ శ్రీ వి. శ్రీరాములు నిన్న సాయంత్రం ఇక్కడి విలేకరులకు చెప్పారు. మొత్తం పదివేల మంది కార్యకర్తలు, వారు ఏ మేరకు దెబ్బతిన్నదీ అంచనాలు చేస్తాయి అందువల్ల వీరికి ఏ విధమైన తోడ్పాటును ఇవ్వాలో బోర్డు నిర్ణయించడానికి వీలవుతుందని శ్రీ శ్రీరాములు చెప్పారు.

దెబ్బతిన్న వారు చేతివృత్తులవారు కనుక వారు ఎక్కువగా పల్లెటూళ్లలో నివసిస్తున్నారు. వారు ఉపయోగించే ముడిసరుకులు కొరవడినందువల్ల వారు ఉపాధి కోల్పోయారు. వారికి ఆర్థిక సహాయం చేయడం ద్వారా వారి ఉపాధి పునరుద్ధరణకు తోడ్పడగలమని శ్రీ శ్రీరాములు చెప్పారు.

ఈ వ్యూహాలు ఇంకా కుదురుకోవలసి వుంది. వారు ఇచ్చిన సహాయంతో చేతివృత్తులు చేసుకుంటున్న వారు ఏ మేరకు దెబ్బతిన్నదీ అంచనాలు చేస్తాయి అందువల్ల వీరికి ఏ విధమైన తోడ్పాటును ఇవ్వాలో బోర్డు నిర్ణయించడానికి వీలవుతుందని శ్రీ శ్రీరాములు చెప్పారు.

దెబ్బతిన్న వారు చేతివృత్తులవారు కనుక వారు ఎక్కువగా పల్లెటూళ్లలో నివసిస్తున్నారు. వారు ఉపయోగించే ముడిసరుకులు కొరవడినందువల్ల వారు ఉపాధి కోల్పోయారు. వారికి ఆర్థిక సహాయం చేయడం ద్వారా వారి ఉపాధి పునరుద్ధరణకు తోడ్పడగలమని శ్రీ శ్రీరాములు చెప్పారు.

ఈ వ్యూహాలు ఇంకా కుదురుకోవలసి వుంది. వారు ఇచ్చిన సహాయంతో చేతివృత్తులు చేసుకుంటున్న వారు ఏ మేరకు దెబ్బతిన్నదీ అంచనాలు చేస్తాయి అందువల్ల వీరికి ఏ విధమైన తోడ్పాటును ఇవ్వాలో బోర్డు నిర్ణయించడానికి వీలవుతుందని శ్రీ శ్రీరాములు చెప్పారు.

యూత్‌క్లబ్ ఎన్నికలు

విజయవాడ, డిసెంబర్ 14— స్థానిక టైగర్ యూత్‌క్లబ్ ఎన్నికలు జరిపేందుకు అధ్యక్షులుగా శ్రీ బి. కిషన్, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎం. వీరేష్, కార్యదర్శిగా శ్రీ కె. శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా శ్రీ సి. హెచ్. యేసుదాస్, కోశాధికారిగా శ్రీ కె. సత్యనారాయణ ఎన్నికయ్యారు.

కొత్త పార్టీ

(1 వ పేజీ తరువాయి)

ఇక్కడ విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఈ విషయాలు చెప్పారు. 1961 నాటి కాంగ్రెస్ రీతిలో ప్రజల ముందుకు శ్రీమతి గాంధీ అయి నందున, ఆమె కాంగ్రెస్ నుంచి తప్పుకుంటే తరువాత కాంగ్రెస్‌పార్టీలో ప్రజాస్వామ్యం జరిగి అసలైన ఎకాభిప్రాయం తాము శ్రీమతి గాంధీకి మద్దతు ఇచ్చేటట్లు శ్రీ వాటిల్ చెప్పారు.

ప్రజలకు కిమీమాలు చెప్పుకొనవలసిందని, కొంతకాలంపాటు మౌనంగా వుండవలసిందని కొన్నేళ్ళు గడిచిన తర్వాత జరగినదంతా మర్చిపోయి ప్రజలు మళ్ళీ అధికారంలోకి అహ్వానించవచ్చునని తమ అమెరికా పర్యటన సఫలం కాదా శ్రీ పాటిల్ చెప్పారు. అయితే ఆమె ఈ పరిహారాలు ఏనేపథ్యంలో లేవని శ్రీ పాటిల్ చెప్పారు

ఆంధ్రప్రదేశ్‌లో తమ పర్యటన తుపాను దెబ్బతిన్న ప్రాంతాలను చూడటమే అని, ఈ ప్రాంతంలో పంచాయతీ కాంగ్రెస్‌పక్ష ప్రజాభిప్రాయం ఏ విధంగా వుందో తెలుసుకోవడం కూడా అని ఆయన చెప్పారు.

పరిస్థితి కంటే మోరమైన పైశాచికత్వం ఎన్నడూ జరగలేదని శ్రీ పాటిల్ అన్నారు. దీనికి రాజకీయ ప్రయోజనాలకు తప్పుగా గ్రహించకుండా ప్రయత్నాలను ఆయన పటేలంగా విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో తమ అనుభవం చాలా విస్తృతమైనదని, 1960 కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం కార్యక్రమాన్ని కొన్ని నెలల పాటు తాము నడిపామని ఆయన అన్నారు. ఆ విధంగా చేసి వుండవలసింది. ఈ విధంగా చేసి వుండవలసింది పలు హామీలు ఇవ్వడాన్ని ఆయన అవహేళన చేశారు. ఎన్నో హామీలకు చిరునామా మేము. ఈ విధంగా జరగకుండేటట్లు ఎన్నికలు జరగాలన్నదే మా అభిప్రాయమని ఆయన స్పష్టంగా అందించారు. ఏ విధంగా పరిహారం చేయాలా అన్న విషయానికి సంబంధించి ఆలోచించాలని శ్రీ పాటిల్ శోధారు. ఇప్పటికే తమకు బొంబాయిలో "కొంత ఎదురుకాలం వున్నదని తమకు చేతనైనంత పరిహారం చేయడానికి సిద్ధంగా వున్నామని ఆయన చెప్పారు.

ఎంపీ కాంగ్రెస్‌ను జాతీయస్థాయిలో అర్థనైజ్ చేసేందుకు ఇటీవలి రెండు వారాలలో బొంబాయిలో జాతీయ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన సమావేశంలో 10 మంది సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేశామని, దేశమంతా ఆ కమిటీ తిరిగి అభిప్రాయ సేకరణ జరుపుతున్నదని శ్రీ వాటిల్ చెప్పారు.

జనతా పార్టీ ఏవి చేస్తున్న తీరును శ్రీ వాటిల్ విశదంగా విమర్శించారు. ఏ పార్టీ అభ్యర్థి అధ్యక్షుడుగా వుండాలో తేల్చుకోలేక ఒకరి అభ్యర్థిని మరొకరు తిరస్కరించారని వివరించి ఆ పార్టీకి చెందిన చంద్రశేఖర్‌ను అధ్యక్షునిగా అంగీకరించారని ఆయన చెప్పారు. శ్రీ చంద్రశేఖర్‌ను గురించి తమ ఏమీ వ్యతిరేకించలేదని ఆయన గురించి తమకు చాలా తక్కువ తెలుసని ఆయన వ్యాఖ్యానించారు.

జనతా పార్టీతో తమ విలీనాలు బొంబాయి యూనిట్ ఏర్పాటు చేయడం గురించి తెలియాల్సివుంది. వారి పనితీరు పరిశీలించి విడిగా బొంబాయి యూనిట్‌ను విడిగా ఏర్పాటు చేయకుండా మహారాష్ట్ర కమిటీలో భాగంగా చేశారని ఆయన అన్నారు. 1922 నుంచి కాంగ్రెస్ పంజాబ్‌లో బొంబాయి విభాగం స్వతంత్రంగా తనిచేస్తున్నదని ఆయన చెప్పారు.

బొంబాయి ప్రత్యేకంగా రాష్ట్రస్థాయి జనతా పార్టీ కమిటీ ఏర్పాటుచేస్తే జరిగి జనతా పార్టీలో పరిణామాలే అత్యంతరం లేదు. అయితే ఆ విషయం తమ పార్టీ కమిటీ పరిశీలించవలసి వుంటుందని శ్రీ వాటిల్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ పాటిల్ పర్యటన సమస్యలు వ్యక్తపరిచేత్త. శ్రీ దురామలింగేశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు శ్రీ గారపాటి వెంకటేశ్వర రావు ఏర్పాటు చేశారు

ఉదయం అంతా
రేపటి విడుదల!
విజయవాడ: నవరంగ్
గుంటూరు: శ్రీవిజయలక్ష్మి
సికింద్రాబాద్: శ్రీరామ్
వైజాగ్: చిత్రాలయ
రాజమండ్రి: జోర్డ్ రాణి
బిందేశ్వర్ - మాధవి, రాజేంద్రప్రసాద్ - ప్రియదర్శిని, దేవకుమార్ - లక్ష్మీభాయ్, రమాప్రభ - సాయిరాం
నిర్మాత
(కలర్)
దర్శకత్వం
సంగీతం

కాంగ్రెసు క్షేమం దృష్ట్యా శ్రీమతి గాంధి వైదొలగాలని ఎస్. కె. పాటిల్ హితవు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబర్ 14— రాష్ట్రపతియం తనను తుదిదిపెట్టాలన్న ఉద్దేశంతో కాంగ్రెసు పార్టీ అధ్యక్షత్వం నుంచి తప్పుకోవలసిందిగా శ్రీమతి గాంధి పట్ల ఒత్తిడి తెస్తున్నారని మాజీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ చెప్పారు.

కాంగ్రెసు నుంచి తప్పుకుని పార్టీ జీవనం కొనసాగించడానికి, ఉద్యోగం ఎట్టిదైనా ప్రతిపక్షంగా కాంగ్రెసు ఆవిర్భవించడానికి దోహదం చేయవలసిందని శ్రీ పాటిల్ ఇటీవల శ్రీమతి గాంధిని కలవమన్నప్పుడు వలహా ఇచ్చారు

వివిధ రాష్ట్రాలలో తన అనుయాయులను తప్పించి, తమ విధేయులను పార్టీ పదవులలో నియమించడం చొప్పిస్తున్నవి. అనేకంగా తప్పించిన వారంతా తమ ఉద్దేశాలు పట్టి మోసంగా వుండవలసని కోరుకున్నారని శ్రీమతి గాంధి శ్రీ పాటిల్‌కు చెప్పారట.

శ్రీ పాటిల్ నిన్న ఇక్కడ విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఈ విషయాలు చెప్పారు. 1961 నాటి కాంగ్రెసు రీతిలో ప్రజల ముందుకు శ్రీమతి గాంధి అయి నందున, ఆమె కాంగ్రెసు నుంచి తప్పుకుంటే తరువాత కాంగ్రెసుపార్టీలో ప్రజాస్వామ్యం జరిగి అసలైన ఏకాభిప్రాయం తాము శ్రీమతి గాంధికి మద్దతు ఇచ్చేటట్లు శ్రీ వాటిల్ చెప్పారు.

ప్రజలకు కిమీమాలు చెప్పుకొనవలసిందని, కొంతకాలంపాటు మౌనంగా వుండవలసిందని కొన్నేళ్ళు గడిచిన తర్వాత జరగినదంతా మర్చిపోయి ప్రజలు మళ్ళీ అధికారంలోకి ఆహ్వానించవచ్చునని తమ అమెరికా పర్యటన సఫలం కాదా శ్రీ పాటిల్ చెప్పారు. అయితే ఆమె ఈ పరిహారాలు ఏనేపథ్యంలో లేవని శ్రీ పాటిల్ చెప్పారు

ఆంధ్రప్రదేశ్‌లో తమ పర్యటన తుపాను దెబ్బతిన్న ప్రాంతాలను చూడటమే అని, ఈ ప్రాంతంలో పంచాయతీ కాంగ్రెసుపక్ష ప్రజాభిప్రాయం ఏ విధంగా వుందో తెలుసుకోవడం కూడా అని ఆయన చెప్పారు.

పరిస్థితి కంటే మోరమైన పైశాచికత్వం ఎన్నడూ జరగలేదని శ్రీ పాటిల్ అన్నారు. దీనికి రాజకీయ ప్రయోజనాలకు తప్పుగా గ్రహించకుండా ప్రయత్నాలను ఆయన పటేలంగా విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో తమ అనుభవం చాలా విస్తృతమైనదని, 1960 కాంగ్రెసు ఎన్నికల ప్రచారం కార్యక్రమాన్ని కొన్ని నెలల పాటు తాము నడిపామని ఆయన అన్నారు. ఆ విధంగా చేసి వుండవలసింది. ఈ విధంగా చేసి వుండవలసింది పలు హామీలు ఇవ్వడాన్ని ఆయన అవహేళన చేశారు. ఎన్నో హామీలకు చిరునామా మేము. ఈ విధంగా జరగకుండేటట్లు ఎన్నికలు జరగాలన్నదే మా అభిప్రాయమని ఆయన స్పష్టంగా అందించారు. అందరూ ఏ విధంగా పరిహారం చేయాలా అన్న విషయానికి సంబంధించి ఆలోచించాలని శ్రీ పాటిల్ శోధారు. ఇప్పటికే తమకు బొంబాయిలో "కొంత ఎదురుకాలం వున్నదని తమకు చేతనైనంత పరిహారం చేయడానికి సిద్ధంగా వున్నామని ఆయన చెప్పారు.

ఎంపీ కాంగ్రెసును జాతీయస్థాయిలో ఆర్గనైజ్ చేసేందుకు ఇటీవలి రెండు వారాలలో బొంబాయిలో జాతీయ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన సమావేశంలో 10 మంది సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేశామని, దేశమంతా ఆ కమిటీ తిరిగి అభిప్రాయ సేకరణ జరుపుతున్నదని శ్రీ వాటిల్ చెప్పారు.

జనతా పార్టీ ఏవి చేస్తున్న తీరును శ్రీ వాటిల్ విశదంగా విమర్శించారు. ఏ పార్టీ అభ్యర్థి అధ్యక్షుడుగా వుండాలో తేల్చుకోలేక ఒకరి అభ్యర్థిని మరొకరు తిరస్కరించారని వివరించి ఆ పార్టీకి చెందిన చంద్రశేఖర్‌ను అధ్యక్షునిగా అంగీకరించారని ఆయన చెప్పారు. శ్రీ చంద్రశేఖర్‌ను గురించి తమ ఏమీ వ్యతిరేకించలేదని, ఆయన గురించి తమకు చాలా తక్కువ తెలుసని ఆయన వ్యాఖ్యానించారు.

జనతా పార్టీతో తమ విలీనాలు బొంబాయి యూనిట్ ఏర్పాటు చేయడం గురించి తెలియాల్సివుంది. వారి పనితీరు పరిశీలించి విడిగా బొంబాయి యూనిట్‌ను విడిగా ఏర్పాటు చేయకుండా మహారాష్ట్ర

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయముల సంస్థ

ప్లాటు నెం. 14 — శ్రీనగరు కాలనీ

హైదరాబాదు

ఆంధ్రప్రదేశ్ గురుకుల నివాసములలో 1978-79 విద్యా సంవత్సరములో 5 వ తరగతిలో చేరుటకై జయోదయ పంచాయతి సమితి స్థాయి ప్రవేశ పరీక్ష:

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయముల సంస్థ అధ్యక్షులు ప్రస్తుతము నల్గొండ జిల్లాలో పరిధిలో గ్రామములలో, తాండూరులో కొత్తగా ఏర్పాటు గ్రామములలో మరియు ప్రత్యేకముగా ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన బాహుళ్యమైన కమ్మంజిల్లాలో పర్ణశాల ద్వారా పైబడ్డ యానాం ఉయిరు గ్రామము గురుకుల విద్యాలయములు నడుపబడుచున్నవి

పై గురుకుల విద్యాలయములలో 1978-79 విద్యా సంవత్సరంలో 5 వ తరగతిలో చేరుటకు 11 మరియు 12 డిసెంబర్ 1978 న ప్రవేశ స్థాయిలో జరుపబోవు ప్రవేశ పరీక్షలో పాల్గొనుటకు ఇందు దిగువ తెలియజేసిన నియమాలలో పరిశీలించి వారి పాఠశాల ప్రధానోపాధ్యాయుని ద్వారా 24-12-1977 లోగా చేరవలసిన ఎంపికచేయబడిన దరఖాస్తు పత్రాలు పోస్టు ద్వారా గురుకుల సంస్థ సెక్రటరీ గారికి 24-12-1977 తేదీలోగా చేరువల్లే ఏర్పాటు చేయబడును

పర్వేదు, కొడిగెనహళ్లి, తాడికొండ గ్రామములలో చదువబడు గురుకుల విద్యాలయములో గ్రామీణ ప్రాంతములలో చదువుతున్న బాలురు చేర్చుకొనబడుదురు. ఈ గురుకుల విద్యాలయములో ప్రవేశము కొరకు బాలురు 1-9-66 నుంచి 31-8-1969 తేదీల మధ్య పుట్టియుండవలయును. మరియు 1976-77, 1977-78 విద్యా సంవత్సరములలో పరిపాలనముగా గ్రామీణ, పట్టణ ప్రాంతములలో గుర్తింపబడిన ఏ పాఠశాలలో నైనను, ఏ తరగతిలో నైనను చదువుతూ వుండవలయును. ఈ పాఠశాలలో పెడ్యూలు కులాలు వారికి 10 స్థానములు కేటాయించగా మిగిలిన 20 స్థానములలో 40 స్థానములు పెడ్యూలు కులాలవారికి 6 స్థానములు వెనుకబడిన తరగతుల వారికి 6 స్థానములు ఇతర జాతులవారికి కేటాయించబడినవి

పైన పేర్కొనబడిన అన్ని గురుకుల విద్యాలయములలో విద్యార్థులకు తెలుగు రాష్ట్రములో జరుగును. విద్యార్థులకు వసతి భోజనము, దుస్తులు, పుస్తకములు ఉచితము. ప్రవేశ పరీక్షలు తెలుగు లెక్కలు, జనరలు నాలెడ్జి (సామాన్య జ్ఞానము వాచిక జ్ఞానములలో కూడిన పాఠ్యవిషయములలో 31-12-1977 నాటికి ముగింపబడిన నాల్గవ తరగతి పాఠ్య ప్రణాళిక ననుసరించి జరుపబడును విద్యార్థుల తల్లిదండ్రుల వంద త్సరాదాయమును బట్టి సంవత్సరమునకు రు. 150/- వరకు రుసుము వసూలు చేయబడును

దరఖాస్తును ఈ క్రింద నమూనాలో తెల్లకాగితంపై వ్రాసి పంపవలెను.

1. సమితి పేరు
2. బాలుని పేరు
3. అభ్యర్థి/తండ్రి/తల్లి/సంరక్షకుని పేరు మరియు పూర్తి చిరునామా
4. అభ్యర్థి పుట్టినతేది
5. అభ్యర్థి ప్రస్తుతం చదువుకున్న తరగతి మరియు పాఠశాల
6. అభ్యర్థి 1976-77 విద్యా సంవత్సరములోనుండి ఈ పాఠశాల ఈనాటివరకు పరిపాలనలో నడిపిన తరగతులు మరియు పాఠశాలల వివరములు.
7. జాతి: గిరిజన/పెడ్యూలు కులములకు తగ్గ/వెనుకబడిన కులములకు చెందినవారా? అయినచో కులము పేరు. ఈ కులమును చెందినవారు తెలుసుకొన్నవారు మరి ఎవరికి నా గజెటెడ్ ఆఫీసరు వద్దనుండి గాని, పౌరుడికి తుల్య పదవి వర్తి పికెట్‌ను ఇందులో జతపరిచవలెను.
8. అభ్యర్థి చేరదలచుకున్న గురుకుల విద్యాలయము పేరు.
9. తండ్రి / తల్లి లేక సంరక్షకుని సంతకం.
10. పాఠశాల హెడ్మాస్టారు సంతకం మరియు అధికార ముద్ర.

ఇతర వివరములను ఆయా ప్రాంతపు డిప్యూటీ ఇన్స్పెక్టరు ద్వారా తెలుసుకొనవచ్చును.

షేక్ మౌలా,
కార్యదర్శి

కొందరు కాంగ్రెస్ ఎం. పీ.లు జనతా పార్టీలో చేరనున్నారు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

